క్లుప్తంగా

నేడు 21వ డివిజన్‌లో బాలినేని ప్రచారం

ఒంగోలు: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఒంగోలు 21వ డివిజన్‌లో మన ఒంగోలు–మన వాసన్న ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్ తెలిపారు. ఉదయం 8 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం జరుగుతుందని, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

47 మద్యం సీసాలు స్వాధీనం

చీమకుర్తి: చీమకుర్తిలోని తూర్పు బైపాస్, సూర్యనగర్ ప్రాంతాల్లో వేరువేరుగా అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను హెడ్ కానిస్టేబుళ్లు శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. వారి నుంచి తూర్పు బైపాస్‌లో 40 మద్యం సీసాలు, సూర్యనగర్‌లో 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సముద్రంలో గల్లంతై యువకుడు మృతి

కొత్తపట్నం: సముద్రంలో గల్లంతై యువకుడు మృతిచెందిన సంఘటన కొత్తపట్నం సముద్ర తీరంలో శుక్రవారం జరిగింది. దొనకొండ మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఎఫ్రాన్ (38) అనే మెకానిక్ ఒంగోలు ఇస్లాంపేటలో నివాసం ఉంటున్నాడు. స్నేహితులతో సరదాగా కొత్తపట్నం కె.పల్లెపాలెం బీచ్‌కు వచ్చి సముద్రంలో స్నానం చేస్తూ అలల ఉధృతికి లోపలికి కొట్టుకుపోతుండగా మత్స్యకారులు బయటకులాగారు. కొన ఊపిరితో ఉండగా, స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. స్థానిక ఎస్సై బి.సాంబశివరావు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి బంధువులకు తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

14 అర్ధరాత్రి నుంచి చేపల వేటకు వెళ్లొద్దు

కొత్తపట్నం: గుడ్లు పెట్టే సమయం కనుక మత్స్య సంపద ఉత్పత్తి అయ్యేందుకు ఈ నెల 14 అర్ధరాత్రి నుంచి వేటకు వెళ్లవద్దని మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఆయనతో పాటు మత్స్యశాఖ అధికారులు మండలంలోని మత్స్యకార గ్రామాల్లో పర్యటించారు. ముందుగా కొత్తపట్నం కె.పల్లెపాలెం, ఈతముక్కల, మడనూరు, రాజుపాలెం గ్రామాల్లో మత్స్యకారులతో సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నెల 14 అర్ధరాత్రి నుంచి జూన్ 14 వరకు అంటే 61 రోజులు పాటు వేట నిషేధించారన్నారు. సముద్రంలో ఉన్న బోట్లు, వలలు, ఇంజన్ తదితర వేట సామగ్రి సురక్షిత ప్రాంతాలకు తెచ్చుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి వేటకు వెళితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్యాన్ సమయంలో వేటకు వెళ్లిన వారికి జరిమానా విధించడంతో పాటు బోటులో పడిన చేపలు వేలం వేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ రద్దు చేయటంతో పాటు వారికి మత్స్యకార భరోసా కూడా రద్దవుతుందన్నారు. వేటకు వెళ్లవద్దని మైక్‌ల ద్వారా, చాటింపు వేయాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార ఏడీ ఉషాకిరణ్, ఎఫ్‌డీవో ఆషా, కోస్ట్ ఎఫ్‌డీవో షేక్ సుబాని, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, గ్రామ ఫిషరీస్ అసిస్టెంట్లు కృష్ణా, ప్రవీణ్, కాశయ్య, కొండయ్య, సాగర్ మిత్రలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

15 నుంచి జిల్లాలో హెల్ప్ డెస్క్‌లు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించి అభ్యర్థులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు జిల్లాలోని అన్నీ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈ నెల 15వ తేదీ నుంచి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల లోపు నామినేషన్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. అభ్యర్థులకు సహకారం అందించేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు 3 రోజుల పాటు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సదుపాయాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని నామినేషన్ పత్రాల సమర్పణలో సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 18,17,162 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

ఎస్పీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఆర్‌ఓ శ్రీలత, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు కాలేషాబేగ్, రసూల్, రాజశేఖర్, ఎర్రయ్య, సుదర్శన్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయం
- మంత్రి మేరుగు నాగార్జున
- గాడిపత్రిపాలెం, ఇలపావులూరు, గోనెపల్లెవారిపాలెం గ్రామాల్లో కోలాహలంగా ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలంతా గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి తమ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున కోరారు. చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం సచివాలయం పరిధిలో శుక్రవారం గడపగడపకు మన నాగార్జున అన్న పేరుతో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వ మోసాలను ప్రజలకు గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ జగన్ చేసిన మంచిని, చంద్రబాబు గతంలో చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. మనందరి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత, మన బిడ్డల భవిష్యత్తు కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం జగన్ అన్నని మరోసారి ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనమీద ఉందని వివరించారు. అందుకోసం సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లాలో టీడీపీ బరితెగించిందని చెప్పడానికి ఒంగోలు సమతానగర్‌లో జరిగిన సంఘటనే నిదర్శనమన్నారు. ఓటమి భయంతో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు గొడవలు సృష్టిస్తున్నారని తెలిపారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ మహిళలు ప్రచారానికి వెళ్తే.. వాళ్ల మీద కూడా అసభ్యకరంగా మాట్లాడి దాడి చేయడం, పైగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు, ఆ పార్టీ నాయకుల సంస్కృతి మారదా..? అని ప్రశ్నించారు. 175 స్థానాల్లో అభ్యర్థులను పెట్టలేక పక్క పార్టీలోని నాయకులను అరువు తెచ్చుకుని నిలబెడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంగా ప్రజలచే ఓట్లు వేయించుకుని గెలిచే పద్ధతిలో తాముంటే, టీడీపీ నేతలు మాత్రం భయపెట్టి ఓట్లు వేయించుకుని గెలవాలనే దురాలోచనతో ఉన్నారన్నారు. ఒంగోలు చరిత్ర మీకు తెలియదా.. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంత సౌమ్యుడో, మృదుస్వభావో, ఎంత మంచివారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. అలాంటి బాలినేని కుటుంబంపైనే దాడిచేశారంటే సామాన్యుల పరిస్థితి ఏంటని టీడీపీ నాయకులను మంత్రి మేరుగు నిలదీశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ పులి రమణమ్మ రత్తయ్య, పులి హరిబాబు, కోనేటి కృష్ణ, పులి కోటయ్య, కోనేటి సుబ్బు, కోనేటి చందు, కావూరి శ్రీను, అఖిల్, గాడిపర్తివారిపాలెం సర్పంచ్ అయ్యావరయ్య, సుడిదల విజయ భాస్కర్‌రెడ్డి, సుడిదల సుబ్బరామిరెడ్డి, అంకమ్మరావు, సుడిదల వెంగారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎగిరేది వైఎస్సార్ సీపీ జెండానే...

చీమకుర్తి: ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండానే ఎగురుతుందని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి మేరుగు నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చీమకుర్తి పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో తన తనయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు మేరుగు చందన్‌నాగ్‌తో కలిసి మేరుగు నాగార్జున ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఓటర్లతో, స్థానిక నాయకులతో మాట్లాడారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తున్న కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గుర్తుంచుకుని సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పత్తి కోటేశ్వరరావు, సోమా శేషాద్రి, కంజుల ప్రతాప్‌రెడ్డి, తొప్పెట బాబూరావు, బీమన వెంకట్రావు, పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, పొలడుగు సుబ్బారావు, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


బీజేపీ జిల్లా కార్యదర్శి కోటేశ్వరిని ఆహ్వానిస్తున్న బాలినేని, చెవిరెడ్డి, పోతుల, టీజేఆర్

టీడీపీ కూటమికి మరో షాక్

- వైఎస్సార్ సీపీలో చేరిన 170 మంది కొత్తపట్నం మండల కార్యకర్తలు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: కొత్తపట్నం మండలంలో టీడీపీ, జనసేన పార్టీలకు మరోసారి భారీ షాక్ తగిలింది. ఇప్పటికే మండలంలోని ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా వైఎస్సార్ సీపీలో చేరగా, తాజాగా శుక్రవారం చింటు మురళి ఆధ్వర్యంలో ఈతముక్కల, మడనూరు, రాజుపాలెం గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు 170 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఒంగోలు జరిగిన ఈ కార్యక్రమంలో కె.బ్రహ్మయ్య మాట్లాడగా, మాలకొండయ్య, బాలాజీ, చందు, వంశీ, అంజయ్య, మోషే, అంజినీ, మణికంఠారెడ్డి, బ్రహ్మయ్య వర్గాలు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకుని సంఘీభావం తెలిపాయి. వైఎస్సార్ సీపీ మడనూరు గ్రామ అధ్యక్షుడు సామంతుల వీరారెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన బీజేపీ జిల్లా కార్యదర్శి...

బీజేపీ జిల్లా కార్యదర్శి జువ్విగుంట కోటేశ్వరి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత సమక్షంలో స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కండువా వేసుకున్నారు. ఆమెకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు.


వైఎస్సార్ సీపీలో చేరుతున్న కొత్తపట్నం మండల కార్యకర్తలను ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

ప్రజల్లో చిరునవ్వే వైఎస్సార్ సీపీ లక్ష్యం

- బాలినేని శచీదేవి, శ్రీకావ్య


చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకున్న బాలినేని శ్రీకావ్య

ఒంగోలు: ప్రతిఒక్కరి మోములో చిరునవ్వు చూడటమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని బాలినేని శచీదేవి, శ్రీకావ్య తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక 37వ డివిజన్‌లోని సోనియాగాంధీ నగర్‌లో మహిళలతో మమేకం–స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రచారానికి ప్రతి ఇంటి వద్ద మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఎంతో మంది పథకాల లబ్ధిదారులు తమతో వారి ఆనందాన్ని పంచుకుంటున్నారన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే ఆర్థికంగా తీవ్రమైన సంక్షోభంలో ఉన్న పేదలకు సంక్షేమ ఫలాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. ఏడాది పాలన కూడా పూర్తికాకముందే కరోనా విజృంభించి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడినా పథకాలు మాత్రం ఆపలేదన్నారు. ఒంగోలులో బాలినేని వాసన్న కూడా కరోనా బారి నుంచి ప్రజలను కాపాడుకునేందుకు సకలం సమకూర్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలంతా ఇదేవిధంగా ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని బాలినేని శచీదేవి, శ్రీకావ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు గుసుపాటి వెంకారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షులు తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, తాడి కృష్ణలత, ఆగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, గంటా రాము, పి.రాము, ప్రసన్న, రాయని వెంకట్రావు, అనీల్, సతీష్, వీరారెడ్డి, కిషోర్, చక్రి, కోటి, వెంకటరెడ్డి, నాగూర్, కోటి, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ జిల్లెళ్లమూడి రమాదేవి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, రమణమ్మ, రమ్య, కరుణాకర్, దుగ్గిరెడ్డి ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీయులంతా ఏకమవ్వాలి

- గోలి తిరుపతిరావుకు సంఘీభావం తెలిపిన పద్మశాలీయుల సంఘం


మాట్లాడుతున్న అశోక్, రామకృష్ణ, ఆంజనేయులు

చీమకుర్తి: పద్మశాలీయ సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావుపై టీడీపీకి చెందిన మహిళ సోషల్ మీడియా వేదికగా చేసుకుని చంపుతామంటూ దూషణలకు దిగి బెదిరింపులకు పాల్పడటం సరికాదని చీమకుర్తి పద్మశాలీయుల సంఘం శుక్రవారం ఖండించింది. చీమకుర్తిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ ఒంగోలు సమతానగర్ ఘటనలో గోలి తిరుపతిరావును టార్గెట్ చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న వారిని హెచ్చరిస్తూ జిల్లాలోని పద్మశాలీయులంతా ఒక్కటై టీడీపీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో పాల్గొన్న వారిలో పద్మశాలీయుల సంఘం అధ్యక్షుడు చింతకింది అశోక్, యువజన సంఘ అధ్యక్షుడు కడవా రామకృష్ణ, పుత్తూరి ఆంజనేయులు, స్థానికులు పాల్గొన్నారు.

సుదర్శన యాగంలో పాల్గొన్న బాలినేని


యాగంలో పాల్గొన్న బాలినేని శ్రీనివాసరెడ్డి, శచిదేవి దంపతులు

ఒంగోలు మెట్రో: స్థానిక మంగమూరు రోడ్డులోని హరిహరసుత అయ్యప్పస్వామి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన సుదర్శన యాగంలో ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, శచిదేవి దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు పరాంకుశం కేశవాచార్యులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు పరాంకుశ చక్రవర్తి, సమీర్, తదితరులు బాలినేని దంపతులచే యాగం చేయించారు.

పీటీసీలో సిబ్బందికి వైద్య పరీక్షలు

ఒంగోలు సబర్బన్: ఒంగోలులోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీ (పీటీసీ)లో శుక్రవారం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం వెనుక వైపు ఉన్న పీటీసీలో యూనిట్ హాస్పిటల్ వైద్యాధికారి డి.మానస ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. పీటీసీ ఎస్పీ, కళాశాల ప్రిన్సిపాల్ ఏఆర్ దామోదర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సిబ్బందికి వైద్య పరీక్షలు చేయించారు. లివర్ వ్యాధి, లివర్ కేన్సర్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, షుగర్ పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ డి.లక్ష్మణ్ కుమార్, ఆర్‌ఐ సీహెచ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో పలు కాలేజీల విద్యార్థుల సత్తా


శ్రీ సరస్వతి కాలేజీలో విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రమణారెడ్డి


ఉమామహేశ్వర కాలేజీ విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు మల్లేశ్వరరావు, జయలక్ష్మి


శ్రీ ప్రతిభ కాలేజీ విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ వెంకటేశ్వర్లు

ఒంగోలు సెంట్రల్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో పలు కాలేజీల విద్యార్థులు సత్తాచాటారు. స్థానిక సరస్వతి కాలేజీలో సీనియర్ ఇంటర్ విద్యార్థులు కె.సాయికిరణ్ 991/1000 మార్కులు సాధించినట్లు చైర్మన్ ఏవీ రమణారెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో సీహెచ్ ఉదయ్ కిరణ్ (466/470), ఎ.వెంకట భాను ప్రకాష్ (466), ఎం.అజయ్‌కుమార్ (466), కె.హేమలత (466), ఎం.భాను ప్రకాశ్ (466)సత్తా చాటారని అభినందించారు. అదే విధంగా ఉమామహేశ్వర కాలేజీ విద్యార్థులు సీనియర్ ఇంటర్‌లో షేక్ సమీరా (988), ఎం.వర్షిణి (966), ఎం.మమత (984), ఎం.భవాని (982), వి.సాయిస్వర్ణకౌశల్ (980), సీనియర్ ఎంఈఓ విభాగంలో సాయి శృతి (978), సీనియర్ బైపీసీ విభాగంలో యు.అఖిల (972) మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్లు మల్లేశ్వరరావు, జయలక్ష్మి తెలిపారు. జూనియర్ ఎంపీసీలో సీహెచ్ లావణ్య (460), బి.ప్రసన్నకుమారి (460), బైపీసీలో ఎం.సుజిత (435), జి.తనూజ (434) సాధించారని అభినందించారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.వెంకట తరుణ్‌క్రిష్ణ (986), ఎం.పద్మావతి (985), ఆర్.ధనలక్ష్మి (984), ఎ.నిఖిత (984), కె.మహేంద్ర (984), ఈ సాయి వెంకటసాహిత్ (983), జి.మోహితసాయి (983), ఎస్.శివనారాయణ (983), డి.శ్రీవర్ధన్‌రెడ్డి (982), కె పూజిత (980), బైపీసీలో బి.స్వాతి (985), టి.దుర్గా ప్రసన్న (983), చిన్నపురెడ్డి వైష్ణవి (982) సాధించారని చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలోనూ సత్తాచాటారన్నారు.

ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)ల మొదటి విడత ర్యాండమైజేషన్ పరక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ శుక్రవారం ప్రకాశం భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. మొదటిగా ఒంగోలు లోక్‌సభకి సంబంధించి ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహించగా తర్వాత జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల ఈవీఎంల ర్యాండమైజేషన్, ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోలు యూనిట్లు, వీవీప్యాట్‌లను కేటాయించారు.

పోలింగ్ ప్రక్రియపై అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఎన్నికల విధుల్లో ఉండే వారికి పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆ మేరకు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు ఇస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. స్థానిక స్పందన భవనంలో శుక్రవారం పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, మెంటార్లతో సమావేశం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాల్లో గుర్తించిన అంశాలు, లోపాలు సరిదిద్దుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ నెల 5, 7 తేదీల్లో పీవోలు, ఏపీవోలకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించామని, రెండో విడత శిక్షణ కార్యక్రమం ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్‌ఓ శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉచిత నిర్ధారణ పరీక్షలతో మేలు

- జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర

ఒంగోలు సెంట్రల్: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించే ఉచిత నిర్ధారణ పరీక్షల శిబిరాలతో వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర తెలిపారు. డాన్ బాస్కో స్కూల్లో శనివారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేక అవసరాల పిల్లలను గర్తించిన తర్వాత ఉపకరణాలను సమగ్ర శిక్ష ద్వారా అందజేయనున్నట్లు చెప్పారు. ఒంగోలు డివిజన్‌లోని అన్ని మండలాల్లో గల 153 మంది ప్రత్యేక అవసరాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సహిత విద్య జిల్లా ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ ఎం.రమేష్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఆర్‌పీలు పాల్గొన్నారు.


ప్రత్యేక అవసరాల విద్యార్థులను పరిశీలిస్తున్న డీఈవో సుభద్ర

కొనసాగిన వలంటీర్ల రాజీనామాలు

మద్దిపాడు: మండలంలో వలంటీర్ల రాజీనామాలు శుక్రవారం కూడా కొనసాగాయి. వలంటీర్లకు వ్యతిరేకంగా టీడీపీ, జనసేన పార్టీలు దుష్ప్రచారం చేయడం, వారిని అవమానకరంగా మాట్లాడటానికి నిరసనగా వలంటీర్లు వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. అవ్వాతాతలకు పెన్షన్‌లు అందించడానికి వీలు లేకుండా టీడీపీ, జనసేన పార్టీలు కుట్రలు చేశాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వలంటీర్లు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మండలంలోని ఘడియపూడి కాలనీలో ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేయగా, తాజాగా శుక్రవారం మల్లవరం గ్రామంలో 8 మంది వలంటీర్లయిన మర్రిపూడి రేవతి, గుండ్లాపల్లి మణికంఠ సుగుణాచారి, నారా కృష్ణవేణి, పొదిలి వెంకట్రావు, రమాదేవి, దాసరి రమేష్‌బాబు, బత్తుల అనీల్‌కుమార్, వాడపల్లి మనీషా తమ రాజీనామా పత్రాలను ఈఓపీఆర్‌డీ రఘుబాబుకు మద్దిపాడు ఎంపీడీఓ కార్యాలయంలో అందించారు. ఏడుగుండ్లపాడులో పొట్లూరి దివ్య మాధురి, నవులూరి శ్రీకాంత్, చినిగే శ్యాంకుమార్ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి గురువర్ధినికి అందించారు.

కొత్తపట్నం మండలంలో 75 మంది వలంటీర్లు రాజీనామా...

కొత్తపట్నం: వలంటీర్లపై చంద్రబాబు దుష్ప్రచారానికి నిరసనగా మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం వలంటీర్లు రాజీనామాలు చేసి ఆ పత్రాలను ఎంపీడీవో ఎం.ఫణికుమార్‌నాయక్‌కు అందజేశారు. ఆలూరు సచివాలయం పరిధిలో 9 మంది, అల్లూరు 26, ఈతముక్కల 3, గమళ్లపాలెం 9, కొత్తపట్నం 3, గుండమాల 1, మడనూరు 2, రాజుపాలెం 14, రంగాయపాలెంలో 8 మంది రాజీనామాలు చేసి ఆ పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు.